మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
బుధవారం | 12 | జూలై | 2023 | పేజీలు : 9

## గ్రామంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం కల్పించాలి

పెండింగ్ పనులు,యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

పరిశుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



8 లో

# ఉచిత విద్యుత్ ఆలోచన కాంగ్రెస్ పార్టీదే

వరంగల్ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్ని బిఆర్ఎస్ వక్రీకరించింది

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, జులై 11 ( మనం న్యూస్)ః ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్ పార్టీ అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ నందించాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీదేనన్నారు. రైతు బంధు, ఉచిత విద్యుత్ పై కాంగ్రెస్ పార్టీ విధానాన్ని తెలుపుతూ ఎన్ఆర్ఐ లతో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన చిట్ చాట్‌లో వ్యవసాయ రంగంలో ఉచిత విద్యుత్ ఏ మేరకు అవసరమో వివరిస్తే దాన్ని బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించారని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మంగళవారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం లో మాటాడుతూ రేవంత్ రెడ్డి

మిగతా 2లో..



## గర్భిణులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలి



రాజన్న సిరిసిల్ల, జులై 11 (మనం న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రికి పరీక్షలు, చికిత్స, డెలివరీ కోసం వచ్చే గర్భిణులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వేగంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి వైద్యాధికారులు, మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. మంగళవారం వేములవాడ ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రి లో ప్రసూతి సేవల కోసం వచ్చే గర్భిణులకు వైద్య సేవలు వేగంగా అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పిఆర్ వ్యవస్థ ట్రయల్ రన్ అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన గర్భిణుల వివరాలు నమోదు నుంచి , పరీక్షలు, స్కానింగ్, లేబర్ రూం తదితర సేవలను పరిశీలించారు. పిఆర్ వ్యవస్థ ప్రభావంతంగా అమలు అయ్యేందుకు వైద్యాధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పిఆర్ వ్యవస్థ అమలులో మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ పాత్ర ఎంతో కీలకమన్నారు. జిల్లా ఆస్పత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రిలో నియమించిన 13 మంది మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ లు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలన్నారు. 3 షిఫ్ట్‌ల్లో 24 గంటలు అందుబాటులో ఉండాలని తెలిపారు. హెల్త్ సూపర్ వైజర్ లను,

మిగతా 2లో..

## తెలంగాణ రైతాంగంపై కాంగ్రెస్ కక్ష కట్టింది

మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్‌లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఉరితీసిన బిఆర్ఎస్ శ్రేణులు

9 లో



## కాంగ్రెస్‌పార్టీ గెలుపు కోసం పాటుపడుతాం

**గీతదాటిన చంద్రశేఖర్‌పై వేటు**

**అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు**

**అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీనివాస్**



పెద్దపల్లి, జులై 11(మనం ప్రతినిధి): కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని నూతనంగా నియమితులైన యువజన కాంగ్రెస్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీనివాస్ గౌడ్, చెవుల తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ నిబంధనలు ఉల్లంగించిన వారిపై వేటు తప్పదని దీనిలో భాగంగానే పూదరి చంద్రశేఖర్‌ను పార్టీ నుండి బహిష్కరించడం జరిగిందని తెలిపారు. ఇకనైన కోవర్డు రాజకీయాలు, అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఎవరి అండ చూసుకొని నాటకాలు ఆడుతున్నావో, త్వరలోనే నీబండారం బయట పెడుతామని హెచ్చరించారు. పార్టీకి ప్రజలకు సేవ చేయమని యువజన అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే వినియోగించుకోని అసమర్ధుడవని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే విజయరమణారావును విమర్శించే స్థాయి నీది కాదని, మరోమారు విమర్శలు చేస్తే సహించేదిలేదని స్పష్టం చేశారు. ఈసమావేశంలోనాయకులు తమ్మనవేన శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, తిరుమలేష్, మిట్టపల్లి శ్రీకాంత్,మధూకర్,పరుశరాం, తదితరులు పాల్గొన్నారు. మా నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, అసెంబ్లీ ఇంచార్జీ తిప్పారపు సంపత్, జెమిన గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్, జులై 11 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో మంగళవారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలలోని 60 మంది విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్ లు, పెన్నులు, పండ్లు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ.. కార్పొరేటర్ స్థాయి నుండి కరీంనగర్ ఎంపీ గా ఎదిగిన బండి సంజయ్ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించేలా ప్రజలు ఆశీస్సులు అందించా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ గొల్ల లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు వేణు మాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాడిశెట్టి రాజు, చింతల సంపత్ రెడ్డి, వెలుగు మధు, కందుకూరి ఈశ్వరా చారి, రేగూరి సుగుణాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు

### కలెక్టర్ హేమంత్ సహదేవరావు



కొమురంభీం ఆసిఫాబాద్, జులై 11 (మనం న్యూస్): జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి జిల్లా అధికారులు, హైదరాబాద్ నుండి వచ్చిన ఐటిసి అధికారులతో గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పూర్తి స్థాయిలో చేపట్టి చెత్త రహిత గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించే విధంగా దృష్టి సారించాలని, ఇందుకు అవసరమైన వాహనాలను వినియోగించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు వారి పరిధిలోని గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి పారిశుద్ధ్య నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్తలను నిలువ చేసే విధానం, పరిసర ప్రాంతాలలో పాటించే పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాలలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి వాటిలో ఉపయోగపడే చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించి కంపోస్టు ఎరువు తయారు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందు కొరకు సెగ్రిగేషన్ షెడ్ లను నిర్మించి ఉపయోగం లోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమాలపై ఐటిసి అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, అవసరమైతే సి.ఎస్.ఆర్ నిధులను వినియోగించుకునే విధంగా కార్యచరణ రూపొందించాలని, ఈ మేరకు ఐటిసి సంస్థ వారితో ఒప్పందం కుదుర్చుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, ఐటిసి చీఫ్ మేనేజర్ ఉమాకాంత్, సభ్యులు సురేష్, సంజిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ ఆలోచన కాంగ్రెస్ పార్టీదే

మొదటి పేజీ తరువాయి..

వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించడాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తప్పుబట్టారు. రైతుల ఆర్థిక భారం పడకుండా ఆదుకోవాలని సంకల్పంతో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభించామని, దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి సీఎంగా మొట్ట మొదటి సంతకం ఉచిత విద్యుత్ ఫైలు పై చేశారనీ గుర్తు చేశారు. ఉచిత విద్యుత్ ఇస్తే బట్టలు ఆరేసుకోవాలని ఎద్దేవా చేసిన నాయకుల చెంప చెల్లుమానేలా వైఎస్ చేసి చూపెట్టారని తెలిపారు. పదేళ్లపాటు రెండు దశల్లో 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్‌ఫార్మర్ వారీగా ఏ మేరకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పండించిన పంటను కల్లంకాడ తప్పా,తాలు లేకుండా కొనుగోలు చేశామని, ఏక మొత్తంలో రైతులకు రుణ మాఫీ చేశామని,ఎన్నికల్లో వాగ్దానం చేయకపోయినా రైతుల విద్యుత్ బకాయిలు మాఫీ చేశామని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ పాలనలో క్వింటాల్ కు 5 కిలోల కోతతో ప్రతి రైతు ఎకరానికి రెండు వేలు రైతులు నష్టపోయారని, రైతు బందు నెపంతో ఉమ్మడి రాష్ట్రంలోనీ విత్తన రాయితీ, వడ్డీ రాయితీ, వ్యవసాయ పరికరాలపై రాయితీ నిలిపి వేసిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. వరంగల్ డిక్లరేషన్ లో పేర్కొన్నట్లు రైతు బంధు పటిష్టంగా అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2400 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని రకాల రాయితీలను పునరుద్ధరిస్తామని, వరికి మద్దతు ధరకు అనుగుణంగా అదనంగా రు.500 కల్పిస్తామని అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో 4వేల మెగా వాట్లా విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం అనుమతి ఇస్తే, పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధించలేని సీఎంకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు అవాకులు చెవాకులు మాట్లాడితే ప్రజలు హర్షించరని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్, పీసిసి సభ్యులు గిరి నాగ భూషణం, టీపిసిసి నేత బండ శంకర్, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గాజంగి నందయ్య,బీరుపూర్ ఎంపీపీ మసర్తి రమేష్, జున్ను రాజేందర్, చందా రాధాకిషన్, కొండ్ర రాంచంద్రా రెడ్డి, నవీన్ రావు, లక్ష్మణ్ రావు, చాంద్ పాషా, మన్సూర్, నేహాల్ , పుప్పాల అశోక్, మునిందర్ రెడ్డి, గుంటి జగదీశ్వర్, గుడిసె జితేందర్ యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు, బీరం రాజేష్, మహిపాల్, లైసెట్టి విజయ్, అతాహుల్ల తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిరితోట సర్పంచ్ నిధుల దుర్వినియోగంపై డిఎల్పిఒ విచారణ



ఎలిగేడు,జూలై 11 మనం న్యూస్ : ఎలిగేడు మండలం ముప్పిరితోట సర్పంచి ఐలయ్య యాదవ్ గ్రామ అభివృద్ధికి వచ్చిన నిధులను దుర్వినియోగం చేశాడని ఇదే గ్రామానికి చెందిన కందుల కొమురయ్య జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడంతో మంగళవారం పెద్దపల్లి డీఎల్పిఒ వేణుగోపాల్ ముప్పిరితోట గ్రామపంచాయతీలో విచారణ జరిపారు.గ్రామంలో విధి దీపాలు పెట్టకుండా పెట్టినట్లు వేల రూపాయల బిల్లులు పెట్టుకున్నారని గ్రామంలో 60 ట్రిప్పుల మట్టి పోసి 100 ట్రిప్పుల మట్టి పోసినట్లు అధికారుల అండదండలతో దొంగ బిల్లులు పెట్టుకొని నిధులు స్వాహా చేశారని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమా చారం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని సర్పంచి సెక్రటరీ కుమ్మక్కై నిధుల దుర్విని యోగానికి పాల్పడినట్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో గ్రామపంచాతీయ రికార్డులను తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ విద్యుత్ దీపాలు పెట్టడంలో పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడి నిధులు దుర్వినియోగం చేశారని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు డిఎల్పిఒ తెలిపారు. మట్టి విషయమై సంబంధిత పిఆర్ఎఈ ద్వారా ఎం బి రికార్డు తీసుకోవాలని సూచించారు. వీరి వెంట ఎంపీవో అనిల్‌రెడ్డి,సర్పంచ్ ఐలయ్య,కార్యదర్శి ఉన్నారు.

## గర్భిణులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి..

వారి సహాయకులుగా ఏర్పాటు చేసిన నర్సింగ్ విద్యార్థులను సులభంగా గుర్తించేలా ఏర్పాటు చేసిన ప్రత్యేక డ్రెస్ కోడ్ బ్లెజ్ కోట్, స్లీవ్ లెస్ బ్లేజ్ ను విధిగా ధరించాలని చెప్పారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు గర్భిణీలకు స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు అన్ని రకాల వైద్య సేవలను మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ లు, నర్సింగ్ విద్యార్థినీలు దగ్గరుండి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీధర్ రావు, వేములవాడ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మహేష్, మెటర్నిటీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మహేష్, ఆర్ఎంఓ డాక్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



కరీంనగర్, జులై 11 (మనం న్యూస్): కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు బండి సంజయ్ కుమార్ 52వ జన్మదిన వేడుకలను మంగళవారం నగర బిజెపి పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి నగర్, భాగ్యనగర్, న్యూ లేబర్ అడ్డా లో దినసరి కూలీల మధ్యన కేక్ కట్ చేసి, లేబర్ అడ్డలోని సుమారు 200 మంది దినసరి కూలీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ ప్రస్థానం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా, కార్పొరేటర్ గా, పార్లమెంటు సభ్యునిగా, బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా, జిల్లా రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన కేంద్ర పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, విస్తరించనున్న మంత్రివర్గంలో కేంద్ర సహాయ మంత్రిగా దేశ ప్రజలకు సేవ చేసే అవకాశం ప్రధాని మోడీ కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జోన్ జిల్లా రాష్ట్ర నాయకులు మామిడిపల్లి రమేష్, చైతన్య ,బోయిన్పల్లి ప్రవీణ్ రావు, , జాడి బాల్ రెడ్డి,ఎడమ సత్యనారాయణ రెడ్డి, యువ రమేష్, వేదం, బండారి శ్రీనివాస్, గోలి సత్యనారాయణ రెడ్డి ,ఈ రెడ్డి తిరుమలరెడ్డి, వంగల రవికుమార్ దయ్యాల మల్లేశం, రాగి సత్యనారాయణ, గోదారి నరేష్, రామ చంద్రారెడ్డి, కైలాస్ నవీన్, సాగర్ రెడ్డి, కొంగల రాజి రెడ్డి, పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



గోదావరిఖని, జులై 11 (మనం న్యూస్): రైతులను అవమానపరిచే రీతిలో వ్యాఖ్యలకు పాల్పడ్డారని నిరసిస్తూ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు మంగళవారం గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తాలో దహనం చేశారు. బిఆర్ఎస్ నాయకులు పాముకుంట్ల భాస్కర్,తోడేటి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత సరోజిని,బిఆర్ఎస్ నాయకులు నారాయణ దాసు మారుతి, జేవీ రాజు, జావిద్ పాషా,దీటి బాలరాజు, కలువల సంజీవ్, పిల్లి రమేష్, అచ్చ వేణు, మేకల అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయి

### బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ సంజయ్... కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం



మెట్ పల్లి, జులై 11 (మనం న్యూస్): రైతులను అవమానపరిచే వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లినట్లేనని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచితంగా ఇస్తున్న కరెంటు మూడు గంటలు సరిపోతుందని రైతులను చిన్నచూపు చూసే వ్యాఖ్యలకు పాల్పడ్డ రేవంత్ రెడ్డికి, ఆ పార్టీకి రాబోయే ఎన్నికల్లో రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రైతుని రాజులా చూస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్‌దేనని, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు తో పాటు రైతు బీమా రైతు బంధు లాంటి గొప్ప కార్యక్రమలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన్‌పల్లి చంద్రశేఖర రావు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, పుల్ల జగన్ గౌడ్, ఆకుల ప్రవీణ్, గజం రవి, మేడిపల్లి సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, జాజాల జగన్ రావు, బి ఆర్ ఎస్ మహిళా నాయకురాళ్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీపీ సిబ్బందికి రెయిన్ కోట్ల పంపిణీ



రామగిరి,జూలై 11 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి మంగళవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రెయిన్ కోట్లను అందించారు. ప్రతి వర్షాకాలం సిబ్బందికి రెయిన్ కోట్లను అందిస్తున్న విధంగానే ఈ సారి కూడా ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రమ్య,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



శంకరపట్నం, జులై 11 (మనం న్యూస్): కరీంనగర్ ఎంపి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను మండల బిజెపి అధ్యక్షులు ఏనుగుల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎల్కపల్లి సంపత్ దాసరపు, నరేందర్, మండల ఉపాధ్యక్షులు కాంతాల రాజిరెడ్డి, అర్జున్, మండల కార్యదర్శి లు దాసర సంపత్, వడ్లకొండ రాజేందర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంద్రసేనారెడ్డి ,మండల్ సోషల్ మీడియా కన్వీనర్ చుక్కల శ్రీకాంత్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య, బిజెవైఎం మండల ఉపాధ్యక్షుడు నూనె కొండారెడ్డి, అఖిల్, తీగల రాజు, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

### వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ, ఆర్థిక సహాయం అందజేత



కరీంనగర్, జులై 11 (మనం న్యూస్): కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రేకుర్తిలోని శివసాయి పిరియాడిక్ వృద్ధుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ చేసి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి , జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి నరేష్, పశ్చిమ జోన్ మైనార్టీ మోర్చా అధ్యక్షులు రతన్ సింగ్, 37వ బూత్ అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్, మల్లెపూల శ్రీనివాస్, దుర్గ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



సిరిసిల్ల టౌన్, జులై 11 (మనం న్యూస్): కరీంనరగ్ ఎంపి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి రమాకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ పంపిణీ చేసి, బివై నగర్ కోతి బొమ్మ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు అన్నల్దాస్ వేణు, పట్టణ ప్రధాన కార్యద ర్శులు శిరస్వాల్ కైలాష్, నరేష్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పూర విష్ణువర్ధన్, పట్టణ అధ్యక్షులు మల్లాడపట భాస్కర్, చింతల్ ఠాణా నరేష్, ప్రధాన కార్యదర్శి సిరిసిల్ల సాయి కృష్ణ, ఉపాధ్యక్షులు కాసర్ల ప్రసాద్, నేరాల శ్రీధర్, కార్యదర్శి గడ్డం హరీష్, సాయిదీప్, అభిలాష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా



సిరిసిల్ల అర్బన్, జులై 11 (మనం న్యూస్): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులకు తక్షణమే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్, జిల్లా డివిజన్ ఇంచార్జ్ ఇల్లందుల ప్రకాష్‌ల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సిరిసిల్ల మండల అధ్యక్షులు మట్టి నరేష్, నాయకులు నవీన్ కుమార్, శ్రీకాంత్, గణేష్, నీరజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పర్సనల్ విభాగము అధికారులతో
# జిఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



రామగిరి,జూలై 11 మనం న్యూస్ : అన్ని ఏరియాలో పర్సనల్ విభాగము అధిపతులు,అధికారులతో జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్ సి,కె.బసవయ్య, జిఎం పర్సనల్ ఐఆర్ అండ్ పీఎం బి.హనుమంతరావు లు మంగళవారము వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతనంగా పర్సనల్ జిఎంగా పదవీ బాధ్యతలను స్వీకరించిన బి.హనుమంతరావు ముందుగా అన్ని ఏరియాలో పర్సనల్ అధికారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు నూతన వేతనాలను అందించడంలో సహకరించిన అందరికీ అభినందనలు తెలియజేశారు. అలాగే అద్దె వాహనాల యజమానుల సమ్మె పరిష్కారంలో ఏరియా నుంచి సంబంధిత అధికారులు అందించిన సహాయ,సహకారాలు బాగున్నాయని అభినందించారు. ఏరియాలలో ఉద్యోగులు ఏదైనా దరఖాస్తు చేసుకుంటే పర్సనల్ విభాగం నందు త్వరగా పరిష్కరించే ఏర్పాట్లను చేసుకోవాలని, ఏమైనా దరఖాస్తులు కార్పొరేట్ కార్యాలయంకు పంపేవి ఉంటే త్వరగా పంపించాలని పనులను ఆలస్యం చేయకుండా,త్వరితగతిన పూర్త య్యేలా చూడాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డివై పీఎంలు ఎం.రవీందర్‌రెడ్డి, కే.మా రుతి, వి.సునీల్ ప్రసాద్,జి.హరీష్,సీనియర్ పిఓ లు పి.రాజేశం,బి.మురళి,ఎండి మథిన్ హుస్సేన్,రవిచంద్ర లతో పాటు సంక్షేమ అధికారి (ట్రైని) సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సహకరిస్తాం

### పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు లింగయ్య



కొమురంభీం ఆసిఫాబాద్, జులై 11 (మనం న్యూస్): పద్మశాలి సంఘం జిల్లా ఎన్నికలకు పూర్తి సహకారం అందిస్తామని పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షుడు కోమటిపల్లి లింగయ్య అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని మండలాల కార్యవర్గ సభ్యుల నిర్ణయం మేరకు జిల్లా పద్మశాలి సేవా సంఘం ఎన్నికలను విజయవంతం చేస్తామన్నారు. సోమవారం పద్మశాలి భవనములో జిల్లా అధ్యక్ష ,కార్యదర్శుల ఎన్నిక నిర్వహించలేదని కేవలం ఎన్నికల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పద్మశాలీల ఐక్యతను చెడగొట్టేందుకు కొంత మంది పలు సంఘాల పేరుతో జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్య దర్శి ఎన్నిక నిర్వహించినట్లు ప్రకటించి ప్రజలను అయోమయంలోకి నెట్టుతున్నారన్నారు. కుల బంధువులారా ప్రజాస్వామ్యబద్ధంగా ఈనెల 23న జిల్లా కేంద్రంలో పద్మశాలి సంఘం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందనీ గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్లే శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొద్దున చందు, యువజన అధ్యక్షుడు సంజీవ్,మహిళా అధ్యక్షురాలు రాంపల్లి విజయ, మండల ఇరుకుల్లా ఆంజనేయులు,ఇరుకుల్ల మంగ , రాంపల్లి విజయ,జంజిరాల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ,వనం మధుకర్, తేలి మోహన్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కై చెట్లను పెంచండి

### మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్



సుల్తానాబాద్,జూలై 11 మనం న్యూస్ : తె లంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డు మార్కండేయ కాలనీలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి వార్డులో మొక్కలు నాటుటకు అనువైన ప్రదేశాలను గుర్తించి వాటిని పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని,మొక్కలు పెంపకం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని అదుపు చేసి స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పట్టణంలో పెంపొందించేలాగున ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో పండ్ల మొక్కలు గాని పూల మొక్కలను గాని నాటి వాటిని సంరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు హరితహారం ఇంచార్జ్ ఆరెపల్లి కుమార్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మండలంలో ప్రారంభమైన వరి నాట్లు

వీణవంక-జూలై 11(మనం న్యూస్) : మండలంలోని అనేక గ్రామాలలో రైతులు వరి నాట్లు వేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిష్టంపేట గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు బొంగోని రవికుమార్‌గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోల్చినట్లయితే 60శాతం మేరకు ఈ సంవత్సరం వర్షాలు తగ్గాయని, బావుల కింద ఉన్న పొలాలలో మాత్రమే రైతులు నాట్లు వేస్తున్నారని అన్నారు. గతనెలలో పోసిన నారు మళ్ళు ఎండ తీవ్రతకు పూర్తిగా దెబ్బతినడంతో మళ్లీ రైతులు నారు అలుకుతున్నారని, వర్షపాతం ఇదే విధంగా కొనసాగితే రైతులకు నానా ఇబ్బందులేనని అన్నారు. కాలువల ద్వారా నీటిని చెరువులకు వదిలినట్లయితే చెరువుల కింద ఉన్న పొలాల్లో రైతులు నాట్లు వేసుకుంటారని పంట సాగుకు చెరువులలో నీటిని నింపాలని నీటి పారుదలశాఖ అధికారులను కోరారు.

### ఐటిఐ రెండవ విడత ప్రవేశాలకు ఈనెల 31వరకు గడువు

### ఐటిఐ ప్రిన్సిపాల్ నరసింహాచారి




పెద్దపల్లి, జులై11 (మనం ప్రతినిధి): ఐటిఐలో రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 31వరకు గడువు ఉందని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ.నరసింహాచారి మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలలో 2023-24విద్యా సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లలో రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తు గడువు జులై 31వరకు ఉందని, అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఐటిఐ.తెలంగాణ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఐటిఐలలో ఎక్కువ ట్రేడులలో ఆప్షన్స్ ఇచ్చుకోవాలని, ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ.నరసింహాచారి ఆప్రకటనలో పేర్కొన్నారు.

# దొంగ అరెస్టు

### తాళం వేసిన ఇండ్లలో చోరీ

### రూ.19లక్షల సొత్తు సాధ్వీనం



పెద్దపల్లి,జులై11(మనంప్రతినిధి)ఇంటికి తాళం వేస్తే చాలు.. తాళం వేసి ఉన్న ఇండ్లలో చోరీలకు పాల్పడిన దొంగను సుల్తానాబాద్ సర్కిల్ పోలీసులు ఎనిమిది చోరీలు చేసిన దొంగను చాకచక్యంగా పట్టుకున్నారు. చోరీలకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయడంతో పాటు 12.11లక్షల నగదు, 102గ్రాముల బంగారం, 945గ్రాముల వెండి, స్వాధీనం చేసుకున్నారు. పెద్దపల్లి డీసీపీ కార్యాలయంలో మంగళవారం రామగుండం కమీషనర్ రెమా రాజేశ్వరీ నిందితుని వివరాలు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన జెట్ పట్ పవన్ 2022లో మైనర్ బాలికను ప్రేమ పేరుతో కిడ్నాప్ చేసిన విషయంలో చెన్నూర్, బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కేసులు నమోదు కావడంతో పోలీసులు అరెస్టుచేసి జైలుకు పంపించారు. అదే సమయంలో జైల్లో ఉన్న మిగతా ఖైదీలతో దొంగతనాలు ఎలా చేయాలో తెలుసుకున్నాడని తెలిపారు. జైలు నుండి విడుదలైన అనంతరం పగటి పూట తాళం వేసిన ఇండ్లను రెక్కి నిర్వహించి రాత్రిపూట తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డాడని అన్నారు. నిందితుడు పవన్ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, కాల్వశ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదు, పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంట్లో చోరీకి పాల్పడినాడని, ఈనెల 5వ తేదీన సుల్తానాబాద్ మండలంలోని అల్లిపూర్ లో తాళం వేసి ఉన్న రావుల మల్లయ్య ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న 11లక్షల రూపాయల నగదు, 25తులాల వెండి, ఆరున్నర తులాల బంగారం అపహరించుకొని వెళ్లాడని వివరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా తిరుగుతున్న పవన్‌ను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకొని విచారించగా చోరీల విషయం



బయటపడిందని తెలిపారు. అతని వద్ద నుండి ఎనిమిది ఇళ్లలో చోరీ చేసిన నగదు, బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కమీషనరేట్ పరిధిలోని ప్రజలు విలువైన ఆభరణాలు, ఎక్కువ మొత్తంలో నగదు ఇళ్లలో ఉంచుకోరాదన్నారు. ప్రజలు ఊర్లకు వెళ్ళే క్రమంలో సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలన్నారు. చోరీల కేసులను చేదించిన సుల్తానాబాద్ సీఐ జగదీష్, కాల్వశ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్, సుల్తానాబాద్ ఎస్సై విజయేందర్, అశోక్‌రెడ్డి, ఏఎస్ఐ తిరుపతి, రఘు, సిబ్బంది రమేష్, రాజేశ్, రమేష్‌లను కమీషనర్ రెమా రాజేశ్వరీ అభినందించి నగదు రివార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ వైభవ్‌గైక్వాడ్, ఏసీపీ మహేష్, పెద్దపల్లి సీఐ అనిల్‌కుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాడూరి శ్రీమాన్



పెద్దపల్లి, జులై11(మనం ప్రతినిధి): ఈనెల 25,26వ తేదీలలో చలో ఢిల్లీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ క్రిష్ణయ్య పిలుపు మేరకు బీసీలు తరలిరావాలని పెద్దపల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాడూరి శ్రీమన్నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ బీసీ భవనంలో జరిగిన జిల్లా అధ్యక్షుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. పెద్దపల్లి జిల్లా నుండి వందలాదిమంది తరలిరావడంపై ఆర్ క్రిష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. చట్టసభలలో బీసీల రిజర్వేషన్లు సాధించే దిశలో అంతిమ పోరాటంలో ఉన్నామని ఆర్ క్రిష్ణయ్య అన్నారు. ఈనెలలో చేపట్టబోయే ధర్నా కార్యక్రమాన్ని అత్యంత కీలకమైన దని,పెద్ద ఎత్తున తరలించేందుకు శ్రే ణులను కదలించాలని ఆయన కోరారని జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడూరి శ్రీమాన్ తెలిపారు.

## కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ బాధ్యుల నియామకం

### నియామక పత్రాలు అందించిన కట్కూరి సందీప్



పెద్దపల్లి, జులై11(మనం ప్రతినిధి): జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కర్స్ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి సందిప్, రాష్ట్ర ఇంచార్జ్ కట్కూరి సంతోష్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్ మంగళవారం నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్‌కు రానున్న రోజులలో ప్రజలే గుణపాఠం దప్పదని, అత్యధిక స్థానాలను కాంగ్రెస్‌పార్టీ  కైవసం చేసుకుని తెలంగాణలో అధికారంలోకి వస్తామని అన్నారు. బాధ్యతలు చేపట్టినవారు నిజాయితీగా పార్టీ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో కల్వాల సతీష్, రాకేష్, వంశీ, పొలం రాజేశం,దొండ రాజన్న,సందేల విజయ్‌కాంత్, కొలిపాక కనకయ్య, దర్మాలు నర్సయ్య, బొడిగ శశి, సర్వ నరేష్, లైశెట్టి మహేష్, డిగ్రీ స్వామి, పల్లె శ్రీనివాస్, యూసుఫ్, వంశీకృష్ణ, కుక్క వెంకిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చిగుర్ల శ్రీనివాస్ ఆర్థిక సహాయం



చిగురుమా మిడి, జులై 11 (మనం న్యూ స్): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని రామంచ గ్రామానికి చెందిన అరవింద్, శివరాత్రి సంపత్, శివరాత్రి ఆంజనేయులుల కుటుం బాలను అదే గ్రామానికి చెందిన చిగుర్ల శ్రీనివాస్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుం బ సభ్యులకు ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆపద సమయంలో అండగా నిలిచిన శ్రీనివాస్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో యువకులను కోల్పోయిన నిరుపే ద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

### సిఐటియు జిల్లా కన్వీనర్ సులోచన

జగిత్యాల ప్రతినిధి, జులై 11 (మనం న్యూస్): మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేసి, కొత్త మెనూ సవరించడంతో పాటు అన్ని సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం రెండవ రోజు సమ్మెలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న కార్మికులకు పెరిగిన ధరలతో పోల్చితే గతంలో కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదన్నారు. వెంటనే నిధులు పెంచి బడ్జెట్ లో కేటాయింపులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు వేతనాలు రెండు వేల రూపాయలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన జీఓ ఇవ్వడం జాప్యం చేశారన్నారు. యూనియన్ ఏడాది కాలం పాటు మధ్యాహ్న భోజన కార్మికుల కోసం పోరాడిన ఫలితంగా 2023, ఫిబ్రవరి లో జిఓ విడుదల చేసిందనప్పటికీ ఇప్పటికి ఏరియర్స్ చెల్లించలేదని సులోచన మండిపడ్డారు. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు మూడు రోజుల పాటు సమ్మెకు దిగారని చెప్పారు. ఎల్లుండి లోగా సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఈనెల 14 తర్వాత ఏరోజునుండైనా కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్తారని తెలుపుతూ సమ్మె నోటిస్ ఇచ్చారని సులోచన తెలియజేశారు. ఏరియర్స్ తో సహా జీఓ 8 ప్రకారం చెల్లించాలని, కొత్త మెనూ సవరించి, పెండింగ్ బిల్లులు విడుదల చేసి ఆదుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ అక్షయ పాత్రకు



అప్పజేప్పడాన్ని విరామించుకోవాలని డిమాండ్ చేశారు. కోడి గుడ్లకు అధనంగా బడ్జెట్ కేటాయించాలని, అవసరమైన గ్యాస్ సబ్సిడీపై అందించాలన్నారు.వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌళిక వసతులు కల్పించాలని,అక్రమ తొలగింపులు , రాజకీయ వేధింపులు అపాలన్నారు. కాటన్ బట్టలతో కూడిన యూనిఫామ్ ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని సులోచన డిమాండ్ చేశారు.కార్మికులకు గుర్తింపు కార్డులిచ్చి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని సూచించారు. కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వెళుమలపల్లి వెంకటాచారి, సుగుణమ్మ, లక్ష్మమ్మ, పుష్పలత, నర్సమ్మ, రాజవ్వ, గంగవ్వ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పథకమే

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి

మెట్‌పల్లి, జులై 11 (మనం న్యూస్): ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పథకమే అని ఉచిత విద్యుత్‌కు పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దేనని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వేంపేట గ్రామంలో ఆయన మాట్లాడుతూ అమెరికా ఎన్ఆర్ఐల సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వాళ్ళు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఉచిత విద్యుత్ గురించి చేసిన వ్యాఖ్యలను టిఆర్ఎస్ వక్రీకరించిందన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై రేవంత్ రెడ్డి మాట్లాడారే తప్ప రైతులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఉచిత విద్యుత్ పథకం ప్రారంభించిన విషయం టిఆర్ఎస్ నాయకులకు గుర్తుంచుకోవాలని సూచించారు. వైస్సార్ ఉచిత విద్యుత్ కోసం పోరాటం చేస్తుంటే కేసీఆర్, చంద్రబాబులు వ్యతిరేకించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ కు కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి అక్కడ విధాన పరమైన నిర్ణయాన్ని ప్రకటించలేదన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా తెలంగాణలో రైతులు



బిఆర్ఎస్‌ను అధికారంలో నుంచి దింపడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ నాయకులు తుమ్మల లింగారెడ్డి, రైతునాయకులు ఏలేటి రాజారెడ్డి , బద్దం మహేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులసమ్మెకు కాంగ్రెస్ నాయకుల మద్దతు



వీణవంక-జూలై11(మనంన్యూస్): మండలకేంద్రంలో గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల  శిభిరాన్ని మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ  మండల కార్యనిర్వాహక అధ్యక్షులు ఎండి.సాహెబ్‌హుస్సేన్ ఆధ్వర్యంలో సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సాహెబ్‌హుస్సేన్ మాట్లాడుతూగ్రామపంచాయతీ కార్మికుల  వేతనాల పెంపు, ఉద్యోగపర్మినెంట్ కోసం గత ఆరు రోజులుగా కార్మికులు  సమ్మె చేస్తున్న కూడా రాష్ట్రప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు.  మండలంలోని 26 గ్రామాల  నుండి పంచాయతీ కార్మికులు  సమ్మె చేస్తున్నారని వారి సమ్మె వల్ల గ్రామాలలో పరిశుద్ధ్య పనులు  ఎక్కడికక్కడే నిలిచిపోయాయని అన్నారు.  కార్మికులు ఉద్యోగ భద్రత లేకుండా  ఎలా పనిచేస్తారని, వారి యొక్క వేతనాలు  3 నెలల కొకసారి ఇవ్వడం సమంజసం కాదని,గ్రామపంచాయతీ కార్మికులకు మండల అధికారులు, సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శుల నుండి విపరీతమైన పని ఒత్తిడి, వేధింపులు ఎక్కువవుతున్నాయని, జీతాలు ఇవ్వాలని అడిగిన కార్మికులను పనుల నుండి తొలగిస్తున్నారని,వారికి ఉద్యోగ భద్రత జీవో నెంబర్ 66 ప్రకారం 30శాతం పిఆర్సీ పెంపు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన  కార్మిక కుటుంబానికి  5లక్షల రూపాయల ఇన్సురెన్స్ కల్పించాలని,పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు  కార్మికులందరికి కల్పించాలని  డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ జీవో 51 ని సవరించి కేటగిరిల వారిగా పనులు విభజించాలని, కారోబారులను గ్రామపంచాయతీ కి సహాయ కార్యదర్శులుగా నియమించాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం స్పందించి కార్మికులను చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాడి  రాజిరెడ్డి, చదువు జైపాల్‌రెడ్డి,  జున్నూతుల మధుకర్‌రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, రజాక్, అంజిరెడ్డి, కార్మికులు సదయ్య, దాసరాపు వెంకటేష్, కొమురయ్య,

# బాలలతో పనులు చేయిస్తే కఠిన చర్యలు

## కరీంనగర్ సిపి సుబ్బరాయుడు

కరీంనగర్ క్రైం, జులై 11 (మనం న్యూస్): బాల కార్మికులను పనుల్లో పెట్టుకునే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు హెచ్చరించారు. బాల కార్మికుల నిర్మూలన కోసం పటిష్టమైన చట్టాలు అమల్లో ఉన్నాయని చెప్పారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కమిషనరేట్ కేంద్రంలోని ఓపెన్ థియేటర్ ఆవరణలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ బాలబాలికలను పనుల్లో పెట్టుకునే వారు శిక్షింపబడుతారనే విషయాన్ని గుర్తించాలన్నారు. పేదరికం, అవగాహన రాహిత్యం కారణాలతో బాలలకు విద్యాభ్యాసం అందించక తల్లిదండ్రులు పనుల్లోకి పంపుతున్నారని, ఈ పరిస్థితిని ఆర్థిక, సామాజిక సమస్యగా గుర్తించాలని చెప్పారు. విద్యాభ్యాసం అందించడం కోసం ప్రభుత్వం మిగతా సౌకర్యాలతోపాటు రవాణా సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల, బాలికలతో పనులు చేయించే వారికి సంబంధించిన సమాచారాన్ని. సంబంధిత శాఖలకు చెందిన అధికారులతో పాటు పోలీసులకు సమాచారం అందించట్లయితే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.







ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ కార్యక్రమాల సందర్భంలోనే కాకుండా మిగతా సమయాల్లో ఆకస్మికంగా దాడులు నిర్వహించి బాలలకు విముక్తి కల్పిస్తామని చెప్పారు. వ్యాపార, వాణిజ్య సంస్థలతోపాటు వివిధ కర్మాగారాలు, మైనర్లతో వ్యాపారాలు నిర్వహించడం శిక్షార్హమైందని తెలిపారు. కార్మికశాఖ అసి స్టెంట్ కమీషనర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ 14సంవత్సరాలలోపు బాలబాలికలను పనుల్లో పెట్టుకోవడం నేరమన్నారు. వారికి విద్యాభ్యాసం అందించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు తనవంతు భాద్యతగా ముందుకురావాలని పిలుపునిచ్చారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్పర్సన్ ధనలక్ష్మి మాట్లాడుతూ బాలకార్మికులకు విముక్తి కల్పించి వారిక వసతి సౌకర్యంతోపాటు ఆరోగ్యం, విద్యాభ్యాసం అందించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. బాలలను బాధితులను చేయొద్దని, ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకుని పనుల్లో పెట్టుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ఎస్ శ్రీనివాస్, జి చంద్రమోహన్, టాస్క్ ఫోర్స్ ఏసిపి జె విజయసారధి, సిడిపివో సరస్వతి, డిసిపివో శాంతి, సఖికేంద్రం ఇంఛార్జి లక్ష్మి, చైల్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సంపత్, ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిట్టిమల్ల శ్రీనివాస్, వ్యాపార, వర్తక, వాణిజ్య, ఇటుకబట్టీలు, ఆటోయూనియన్, మెకానిక్, కోళ్ళఫారంలు, మార్కెట్ అసోసియేషన్లకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాస ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్



జగిత్యాల. జులై 11 (మనం న్యూస్): జగిత్యాల పురపాలక సంఘం, జగిత్యాల పట్టణ మహిళా సమాఖ్య, జిల్లా ఓటరు అవగాహన నోడల్ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఆషాడ మాస గోరింటాకు లేపన కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యాస్మిన్ బాష, లత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గోరింటాకు విశిష్టతను తెలియజేశారు. అర్హులైన 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఓటర్ లిస్టులో మార్పులు చేర్పులు ఉన్నట్లయితే సంబంధిత బి ఎల్ వో గారిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ నరేష్, డి ఇ రాజేశ్వర్, మెప్మా ఎఒ శ్రీనివాస్ గౌడ్ మహిళా కౌన్సిలర్లు, జగిత్యాల పట్టణ మహిళ సమాఖ్య సభ్యులు, మెప్మా రిసోర్స్ పర్సన్ లు, మెప్మా డీఎంసీ టీఎంసీ సి ఓ లు పాల్గొన్నారు.

## జాతీయ మానవహక్కుల కమిటీ మండల అధ్యక్షులుగా శ్రీనివాస్



చిగురుమామిడి, జులై 11 (మనం న్యూస్): జాతీయ మానవ హక్కుల కమిటీ చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన కంది శ్రీనివాస్ ను నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్, జిల్లా అధ్యక్షులు ఆకుల సంజీవరావు, జిల్లా కార్యదర్శి సుధాకర్ లు నియామకపు పత్రాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో కమిటీలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ శంకరపట్నం మండల అధ్యక్షులు దండు సమ్మయ్య, ఉపాధ్యక్షులు మోత సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



కరీంనగర్, జులై 11 (మనం న్యూస్): కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదివేడుకలను మంగళవారం నగరంలోని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జ్యోతి నగర్ లోని సుష్మా స్వరాజ్ చౌరస్తా వద్ద బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, బిజెపి నాయకులు కొప్పుల ఆనంద్, పబ్బల్ల ఆంజనేయులు, కర్రె శ్రీనివాస్, దయ్యాల కరుణాకర్, సంజీవ్ కుమార్, రంగు కిషన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల సమ్మెకు బల్మూరి మద్దతు



జమ్మికుంట, జులై 11 (మనం న్యూస్): స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు గత ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మంగళవారం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బల్మూరి వెంకట్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్సి లో నిర్ణయించిన 19 వేల రూపాయల కనీస వేతనం అమలు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకి రాష్ట్ర ప్రభుత్వమే 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేసి కార్మికులకు న్యాయం చేయాలని బల్మూరి వెంకట్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వెంకట్ మండిపడ్డారు. అరకొర జీతాలతో కార్మికులు అవస్థలు పడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని లేకపోతే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మోలుగురి సదయ్య హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఎర్ర సతీష్ రెడ్డి, రవి, సలీం, కనుబోజుల వెంకన్న, సలీం పాషా, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు, కార్మిక నాయకుడు రవీందర్, కార్మికులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



ఇల్లంతకుంట, జులై 11 ( మనం న్యూస్): రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడాన్ని నిరసిస్తూ మంగళవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీపీ రమణా రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ అనుబంధాల సంఘాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ



హుజురాబాద్ రూరల్, జులై 11 (మనం న్యూస్): ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, హెల్త్ సూపర్వైజర్లు ఇతర సిబ్బంది కలిసి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందంర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ జనాభా నియంత్రణ అనేది ప్రతి పౌరుని బాధ్యత అని, దాని కొరకు అందరూ కుటుంబ నియంత్రణ పాటించాలని కోరారు . కుటుంబ నియంత్రణ పాటించకపోతే వనరుల వినియోగం సరిపోదని, తద్వారా ప్రపంచ జనాభాకు అనర్థం జరుగుతుందని కనుక ప్రతి ఒక్కరు కుటుంబ నియంత్రణ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎండి సాజిద్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, పివి సిబ్బంది కిరణ్, భవాని, రాజు, సంపత్, వైద్యులు శ్యాం ప్రసాద్, సౌభాగ్య, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మా హయాంలోనే అభివృద్ధి జరిగింది

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ మాకే
## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి



మెట్ పల్లి, జులై 11 (మనం న్యూస్): నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధి తప్ప, కొత్తగా ఎక్కడా అభివృద్ధి జరగలేదని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆమె నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని తను తన భర్త కొమిరెడ్డి రాములు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి నియోజకవర్గంలో ఉందన్నారు. తను ఎంపీపీ గా ఉన్నప్పుడు మధ్యంతర ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అవకాశం వచ్చిందని అప్పుడు నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపించానని తన పదవి కాలం పూర్తయిన తర్వాత తన భర్త ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. తను ఎంపీపీ గా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపి పార్టీలో ఉన్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావులు నియోజకవర్గంలోని ముత్యంపేటలో ఉన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేస్తామంటే ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకున్నామని క్రమేనా అది ప్రైవేట్ పరమైందని ఇప్పుడు ఏకంగా షేర్ ఫ్యాక్టరీ మూతపడ్డదన్నారు. టిఆర్ఎస్ అధికారంలో ఉంటే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అన్నారని అలాగే రెండవసారి అధికారంలోకి వస్తే మూడు నెలల్లో షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు సైతం ప్రకటించారని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలు తాను తన భర్త చేసిన సేవలను, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి తమను ఆదరించి వచ్చే ఎన్నికల్లో తన కుటుంబంలో నుంచి ఎవరు ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆదరిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కొమిరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ తన తండ్రి అడ్వకేట్ తో పాటు జర్నలిస్టుగా కొనసాగాడని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని ప్రజలు ఎవరైనా అవసరాల రీత్యా హైదరాబాద్ వచ్చిన గాని క్షణాల్లో వారి సమస్యలు తెలుసుకుని అధికారులతో గానీ డాక్టర్లతో గాని సంప్రదించి సమస్యలు పరిష్కరించేవాడన్నారు. మా నాన్నతో పాటు మా కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం తీసుకున్న నాటినుండి ఇప్పటివరకు ఎన్ని సంవత్సరాలు గడిచినా పార్టీ మారలేదన్నారు. అమ్మ నాన్నల ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో తన తల్లిగానీ, తాను గానీ బరిలో ఉండనున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ తమ కుటుంబాల్లోని వారికే వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశాడు ఈ సమావేశంలో కొమిరెడ్డి రామచందర్, కొమిరెడ్డి సరోజ, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఎర్రోళ్ల నర్సక్క, కౌన్సిలర్ యామరాజయ్య, కాంగ్రెస్ నాయకులు షాకిర్ సిద్దిక్, కుతుబుద్దీన్ పాషా, ఎర్రోళ్ల హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



చిగురుమామిడి, జులై 11 (మనం న్యూస్): డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ చిగురుమామిడి మండల శాఖ అధ్యక్షుడు గుర్రం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి యు.వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కానిగంటి రాజమౌళి, రాష్ట్ర కౌన్సిలర్ టి.తిరుపతిగౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నిప్రారంభించారు. అనంతరం అక్టోబర్ నెలలో నిర్వహించనున్న డిటిఎఫ్ రాష్ట్ర మహా సభల కరపత్రాన్ని సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముల్కనూరు ప్రధానోపాధ్యాయులు ఏ.రవీందర్ రెడ్డి, కే.శ్రీనివాస్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల నాయకులు, జిల్లా కౌన్సిలర్లు కొడిమ్యాల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రాజేశం, మండల కమిటీ నాయకులు ఓ. పి. కరుణాకర్, ముని ప్రసాద్, ఎం.డి. షరీఫ్, సతయ్య, కోల రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదినోత్సవం

### మహా అన్నదానం నిర్వహించిన బిజెపి శ్రేణులు



జమ్మికుంట, జులై 11 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించార. ఈ సందర్భంగా బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల శాఖ అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో కలకాలం సంతోషంగా ఉండాలని పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కైలాసకోటి గణేష్, ఎగ్గని చందు, పత్తి జనార్దన్ రెడ్డి, దేవులపల్లి నవీన్, జోలాపురం శ్రావణి అన్నపూర్ణ సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు సిఐటియు మద్ధతు




ఇల్లంతకుంట, జులై 11 (మనం న్యూస్): తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ జెఎసి ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న నిరవధిక సమ్మెకు సిఐటియు మద్ధతు ప్రకటించింది. ఈ మేరకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వర్కోలు మల్లయ్య, నాయకులు కిరణ్, మహేందర్, రవి కుమార్, గట్టయ్య, చందన, రూప తదితరులు పాల్గొన్నారు.




## నివేశనా స్థలాల కోసం జర్నలిస్టుల పోరు బాట

### టిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో నేటి నుంచి రిలే నిరాహార దీక్షలు

జమ్మికుంట, జులై 11 (మనం న్యూస్): నివేశనా స్థలాల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జర్నలిస్టులు పోరుబాటకు సిద్ధమయ్యారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని జర్నలిస్టులు బుధవారం నుండి జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గాంధీ చౌరస్తా వద్ద రిలే నిరాహార దీక్షలను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా టిడబ్ల్యుజెఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నేదురు సమ్మయ్య ,సౌడమల్ల యోహానులు మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమంతో పాటు ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తోన్న జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. వార్తా సేకరణలో నిరంతరం శ్రమిస్తూ నిరుపేద జీవితాలను అనుభవిస్తోన్న జర్నలిస్టులకు నివేశనా స్థలాలను కేటాయించే విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం బాధాకరమన్నారు. జర్నలిస్టులు గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అరుపులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సవతి తల్లి ప్రేమ కనబరుస్తుందని ,ఒక వర్గానికి కొమ్ముకాస్తూ ఇంకొకరిని విస్మరించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆత్మ విమర్శ చేసుకోవాలని వారు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నివేశనా స్థలాలు, ఇండ్ల కేటాయింపు విషయంలో తగిన హామీ ఇచ్చేవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు.

## సహకార సంఘాల్లో ఎరువుల తనిఖీ



కోరుట్ల రూరల్, జులై 11 (మనం న్యూస్): కోరుట్ల మండలంలోని పైడిమడుగు, మాదాపూర్ గ్రామాల్లోని సహకార సంఘాల్లో మంగళవారం కోరుట్ల వ్యవసాయ అధికారిని నాగమణి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల నమూనాలు సేకరించి నాణ్యత పరీక్ష కోసం హైదరాబాద్ ల్యాబ్ కి పంపించారు. అనంతరం నాగమణి మాట్లాడుతూ వానాకాలం పంటకు అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు మండలంలోని అన్ని దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు లైసెన్సు ఉన్న దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేయాలని, వాటికి తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని సూచించారు. ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు చేపట్టాలని డీలర్లకు తెలిపారు. ప్రతిరోజు తప్పనిసరిగా స్టాక్ బోర్డ్ స్టాక్ రిజిస్టర్ లో రోజువారి అమ్మకాలు నమోదు చేయాలని దుకాణదారులకు సూచించారు. నకిలీ విత్తనాలు ఎరువులు పురుగుమందులు విక్రయించిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు ఆమె హెచ్చరించారు. పంటలపై పురుగుమందులపై ఎలాంటి అనుమానాలు కలిగిన నేరుగా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## కోరుట్లలో 'గడపగడపకు సంజయన్న'



కోరుట్ల, జులై 11 (మనం న్యూస్): కోరుట్ల పట్టణంలోని 27వ వార్డులో మంగళవారం గడప గడపకు సంజయన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనయుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సంజయ్ వార్డులోని గడపగడప కు తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. గడపగడపకు తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు ఏమున్నాయని తెలుసుకుంటూ చిన్నారులతో ఆప్యాయంగా పలకరించి వారి అభిమానాన్ని చూరగొన్నారు. బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలి

## ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



తిమ్మాపూర్, జులై 11(మనం న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతుల పట్ల చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, రైతులకు వెంటనే అయన క్షమాపణ చెప్పాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలో పెంచిన కరెంటు బిల్లులు దించాలని, కరెంటు కోతలు విధిస్తున్నారని మనస్తాపం చెందిన రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కరెంట్ ఇవ్వాలని అడిగి న పాపానికి బషీర్‌బాగ్ లో రైతులను కాల్చి చంపిన నీచ చరిత్ర టిడిపిదని, అందుకే తెలంగాణ రాష్ట్రం రావాలని కేసీఆర్ తన పదవికి రాజీనామా చేసి, తెలంగాణ జెండా ఎత్తారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో 2014లో కెసిఆర్ ముఖ్యమంత్రిగా మొట్ట మొదటిగా రైతులకు 24 గంటల కరెంట్ ఫైల్ పై సంతకం పెట్టారన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత కరెంటుతో పాటు, సాగునీరు, పెట్టుబడి, బీమా ఇస్తూ రైతు సంక్షేమమే తెలంగాణ సంక్షేమంగా కెసిఆర్ భావిస్తు న్నారని స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులంతా సంతోషం గా ఉంటే ఓర్వలేని రేవంత్ రెడ్డి రైతులకు ఉచిత 24 గంటల కరెంటు ఇవ్వద్దని, కేవలం మూడు గంటలు ఇస్తేనే చాలు అంటూ రైతులను అవమాన పరచడమే కాకుండా మళ్లీ రైతులు ఆత్మహత్య చేసుకునే విధంగా అనుచితంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. మొదటి నుంచి రేవంత్ రెడ్డి చంద్రబాబు తొత్తుగా మారి తెలంగాణ బిడ్డల మీదనే తుపాకీ ఎక్కుపెట్టి ఉద్యమాన్ని అడ్డుకున్నారని రసమయి ఆరోపించారు. పార్టీ మారినా రేవంత్ గుణాలు మాత్రం మార్చుకోలేదని, మేక వన్నె పులి లా, రంగులు మార్చే ఊసరవెల్లిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి వాఖ్యలను నిరసిస్తూ మానకొండూర్ నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో రెండు రోజుల పాటు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మల దహనం, పిండ ప్రధానం లాంటి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ



ఇల్లందకుంట, జులై 11 (మనం న్యూస్): స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వి. తులసిదాస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిదాసు మాట్లాడుతూ అధిక జనాభా అనర్థాలకు దారి తీస్తుందని, జనాభా పెరుగుదల వలన ఆహార కొరత ఏర్పడుతుందని, ఆర్థిక భారం పెరుగుతుందని తెలిపారు. కుటుంబ నియంత్రణ దేశ పురోభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఇద్దరు పిల్లలు కలిగి ఉన్న దంపతులు, మగవారు వ్యాసెక్టమ్, ఆడవారు ట్యుబెక్టమీ ఆపరేషన్ చేయించుకొని జనాభాని ఆరికట్టాలని సూచించారు.

## ఉత్తమ సర్జన్‌గా అవార్డు అందుకున్న శ్రీకాంత్ రెడ్డి




హుజురాబాద్ రూరల్, జులై 11 (మనం న్యూస్): వైద్యరంగంలో ఉత్తమ సేవలందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటోన్న హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు పి.శ్రీకాంత్ రెడ్డికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉత్తమ సర్జన్ గా అవార్డు ఇచ్చి సత్కరించింది. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అత్యధిక వేసక్టమీ ఆపరేషన్లు చేసిన డాక్టర్ శ్రీకాంత్ రెడ్డిని బెస్ట్ సర్జన్ గా ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికను అందించి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి అభినందించారు. కాగా శ్రీకాంత్ రెడ్డి కి అవార్డు రావడం పట్ల ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ సుధాకర్ రావు, వైద్య సిబ్బంది ప్రజా సంఘాల నాయకులు అభినందించారు.

## గ్రామంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం కల్పించాలి



మంథని,జూలై 11 మనం న్యూస్ : మంథని మండలంలోని నాగారం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు, పారిశుద్ధ్యనికి అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఆదేశించారు. గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ స్థానిక అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి నాగారం గ్రామపంచాయతీ భవనంలో పారిశుద్ధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని,గ్రామంలో అవసరమైన కమ్యూనిటీ ఇంకుడు గుంతలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు,నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సమాచారం అందించి వార్డుల వారీగా సమావేశం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత,పారిశుద్ధ్యం,మరుగుదొడ్డి వినియోగం,ఇంకుడు గుంతల ఏర్పాట్లు,మొక్కల పెంపకం,తడి చెత్తతో కాంపోస్ట్ ఎరువు తయారీ, తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు,రోడ్లు,సైడ్ డ్రైయిన్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ప్లాస్టిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న ప్లాస్టిక్ ప్రత్యేకంగా సేకరించి కేటాయించిన ఏజెన్సీకి అప్పగించాలని తెలిపారు.స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పై గ్రామ ప్రజలకు సంపూర్ణ అవగాహన ఉండేవిధంగా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. తడి,పొడి చెత్త వేరు వేరు చేసి సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు వాడే నీటిని కిచెన్ గార్డెన్,ఇండ్ల ప్రాంగణంలో నాటిన మొక్కలకు మళ్లించే విధంగా చ ర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్‌ను సందర్శించి ఎరువుల తయారీ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం న్యాక్ భవనంలో శిక్షణ పొందిన గ్రామస్థులతో కలెక్టర్ చర్చించి వారికి ఉపాధి హామీ క్రింద పని లభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి శ్రీధర్,స్వచ్ఛ భారత్ మిషన్ మేనేజర్ రాఘవులు,ఎంపీడీవో రమేష్,సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఘనంగా బీరప్ప బోనాలు



కొత్తపల్లి, జులై 11(మనం న్యూస్)ః పట్టణంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో కురుమల కుల దైవం ఇలవేల్పు బీరప్ప స్వామి బోనాల మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ల, డోలు వాయిద్యాలతో మహిళలు బోనమెత్తి మంగళ హారతులతో బయలుదేరి బీరప్పప స్వామికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కురుమ సంఘం నాయకుడు చిట్యూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వర్షాలు పడి పంటలు సమృద్ధిగా ఉండాలని బీరప్ప స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, పెద్దలు యువత ,మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగంపై కాంగ్రెస్ కక్ష కట్టింది

కరీంనగర్ బ్యూరో, జులై 11 (మనం న్యూస్)ః తెలంగాణ రైతులపై కాంగ్రెస్ పార్టీ కక్ష కట్టిందని రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ వ్యాఖ్యానించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దీన్ని నిరూపిస్తున్నాయన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్‌లో మంగళవారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఉరితీశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ పక్కరాష్ట్రాలకు తెలంగాణ కరెంట్ తరలించేందుకు సిద్ధమైన కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ లో గుడ్డి దీపాలే దిక్కు అవుతాయన్నారు. కాంగ్రెస్ పాలించే కర్ణాటక లో తిండి కి లేక తెలంగాణ రాష్ట్రాన్ని బియ్యం అడిగారని, కర్ణాటక లో కరెంట్ కూడా సరిపడా ఇవ్వడం లేదన్నారు. ఓవైపు బిజెపి వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని అంటుంటే, మరోవైపు కాంగ్రెస్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వద్దు అని రైతుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 70 ఏళ్ల పాలనలో రైతులకు కాంగ్రెస్ ద్రోహం చేసిందన్నారు. దేశానికి అన్నం పెట్టేలా తెలంగాణ రైతులు ఎదగాలని 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో అప్పుల బాధతో అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితి ఉండేదని, ఇప్పుడు స్వరాష్ట్రంలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటున్నారన్నారు. మొదటి నుంచి కాంగ్రెసుకు రైతులంటే చిన్నచూపే, మొన్న ధరణి వద్దన్నారని,



ఇప్పుడు వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందని అంటున్నారని, తెలంగాణలో పచ్చదనం చూసి రేవంత్ రెడ్డి కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని గంగుల వ్యాఖ్యానించారు. తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకి అయిన చంద్రబాబు చెప్పిన మాటలనే రేవంత్ రెడ్డి వినిపిస్తున్నారని ఆరోపించారు.


మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**మంచిర్యాల జిల్లా:** మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, నస్పూర్, హాజీపూర్, లక్సెట్టిపేట్, దండేపల్లి, జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్, భీమారం, కన్నెపల్లి, నెన్నెల్, భీమిని, తాండూర్, కాసిపేట,

**ఆసిఫాబాద్ జిల్లా:** కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాలా, చింతలమానెపెల్లి, పెంచికలపేట్, బెజ్జూరు, దహేగాం, రెబ్బెన. వాంకిడి, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), తిర్యాని.

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**నిర్మల్ జిల్లా:** నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

**ఆదిలాబాద్ జిల్లా:** అదిలాబాద్, బోథ్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నం:
సెల్ : 96666 99086, 83339 98076